

తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
మంగళవారం 4-6-2024
పేజీలు :8



# దేవాలయాల్లో దొంగలు హల్ చల్.

**దేవాలయాల టార్గెట్గా దొంగతనాలు.**

**రూ లక్ష 30 వేలు విలువ చేసే విగ్రహాలు చోరీ.**

**ముదిగొండ జూన్ 03(ప్రజా జ్యోతి) :** మండలంలోని దొంగలు హల్ చల్ చేస్తూ,దేవాలయాలే టార్గెట్ గా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడి విగ్రహాలను చోరీ చేస్తూ బెంబేలెత్తిస్తున్నారు.మండల కేంద్రమైన ముదిగొండ గ్రామ సమీపాన ఉన్న కంఠమహేశ్వర స్వామి దేవాలయం గేటు తాళంను దుండగులు పగలగొట్టి దేవాలయంలో చొరబడి 5 తులాల వెండి,మీసాల పుస్తెలు,దీపారాధన చేసే పెద్ద కుందులు,కాటమయ్య శఠగోపురంతోపాటు, హారతి ఇచ్చే పళ్లెం సుమారు రూ 20 వేలు విలువచేసే స్వామివారు వస్తువులను దొంగలు ఆదివారం అర్ధరాత్రి ఎత్తుకెళ్లారు.సోమవారం గుడిలో పూజ చేద్దామని వెళ్లిన పూజారికి దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి పూజారి భక్తులు,గౌడ్ సంఘం కులస్తులకు సమాచారం ఇచ్చారు.కాగా మేడేపల్లి సాయిబాబా మందిరంతోపాటు,ముదిగొండ గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఇటీవల కాలంలో దొంగలు చొరబడి సుమారు రూ లక్ష పదివేలు విలువ చేసే విగ్రహాలను దొంగలు ఎత్తుకెళ్లిన విషయం విధితమే.దొంగలు పగులు దేవాలయ పరిసర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు పాల్పడుతున్నారని వీరు స్థానికుల లేక...? స్థానికేతరులా అని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.వరుస దొంగతనాలతో ప్రజల బీతిల్లుతున్నారు.దీంతో మండల పోలీసులు అప్రమత్తమై దొంగల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.



# ఖమ్మం లోక్సభ ఎన్నికల కౌంటింగ్ కొరకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 3 ప్రజా జ్యోతి:** ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎంల కౌంటింగ్ కు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఏ హాల్ కి ఆ హాల్ లో ఆయా సెగ్నెంట్ కౌంటింగ్ చేపట్టి, ప్రతి రౌండ్ ఫలితాలు ఆయా అసెంబ్లీ సెగ్నెంట్ లలో ప్రకటిస్తామన్నారు. తుది ఫలితాలు అన్ని అసెంబ్లీ, పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ పూర్తయ్యాక ప్రకటిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్ ఒకేసారి ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. ఫలితాలు ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రదర్శించనున్నట్లు అలాగే, ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, సత్తుపల్లి, మధిర, వైరా బస్టాండ్లలో ఎల్ఇడి తెరలు ఏర్పాటుచేసి, ప్రజలకు ఫలితాల సమాచారం అందించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఏజెంట్లు ఉదయం 6 గంటలకే రావాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్ట్రాంగ్ రూంలు



తెరవడానికి ఉదయం 5 గంటలకల్లా రావాలని ఆయన తెలిపారు. పాసులు వెంట తేవాలని, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన అన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్ కు ఇవిఎం ల కదలికలపై సిసికెమెరాలు ఏర్పాటుచేసి, టివి కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు, ఇవిఎం ల కదలికలపై నిఘా పెట్టవచ్చుని ఆయన అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాక డిక్లరేషన్, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ర్యాండం గా 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివిప్యాట్ ల లెక్కింపు చేస్తామన్నారు. ఇవిఎం యంత్రాలను కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్ కు తరలించి, భద్రపర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన మద్యం ఘర్షణ

**మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఘర్షణ**

**ఘర్షణలో వేములనర్వ గ్రామ యువకుడు మృతి**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ,సీఐ**

**బోనకల్, జూన్ 03, ప్రజా జ్యోతి:** మద్యం మత్తులో ముగ్గురి యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఉయ్యాల నాగేంద్రబాబు (25) కు ఏడాది క్రితం గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం చల్లగరిక గ్రామానికి చెందిన యువతి నాగసత్యతో వివాహం జరిగింది.నాగేంద్రబాబు అప్పటి నుంచి తన భార్యతో కలిసి చల్లగరికలోనే నివాసము ఉంటున్నాడు. ఇటివలే జరిగిన ఎన్నికల్లో ఓటు వేసి తన తల్లిని చూసేందుకు రెండు కలసి వస్తాయని వేములనర్వ వచ్చాడు.వేములనర్వ నుంచి మద్యం సేవించేందుకు బోనకల్ వచ్చాడు.మండల కేంద్రంలోని లక్ష్మీ వైన్స్ వద్ద ఆదివారం అప్పటికే బోనకల్ కు చెందిన బొబ్బిళ్ళ ఉపేందర్,మోర్ల పరశురాం అనే వ్యక్తులు మద్యం సేవిస్తూ ఉన్నారు.ఇదే సమయంలో నాగేంద్ర బాబు మద్యం సేవిస్తూ మద్యం మత్తులో మద్యం మత్తులో బీరు



# ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 3 ప్రజా జ్యోతి:** లోకసభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృష్ణన్ భట్ లతో కలిసి పరిశీలించారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్ లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కౌంటింగ్ విధుల నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద ఒక్కో టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో పరిశీలకులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. కౌంటింగ్



సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని ఆయన తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 20 రౌండ్లు, పాలేరు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, మధిర లో 19, వైరాలో 18, కొత్తగూడెం లో 18, అశ్వారావుపేట సెగ్మెంట్ లో 13, పోస్టల్ బ్యాలెట్ ఇటిపిబిఎస్ లతో కలిపి 2 రౌండ్లలో కౌంటింగ్ పూర్తికానున్నట్లు ఆయన అన్నారు. మంగళవారం (జూన్ 4) న ఉదయం 8 గంటలకు అన్ని కౌంటింగ్ హాళ్లలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రాణం తీసిన మద్యం ఘర్షణ



(మొదటి పేజీ తరువాయి)

సీసాను పగలగొట్టాడు. పగిలిన బీరు సీసా ముక్కలు అక్కడే కూర్చొని మద్యం సేవిస్తున్న ఉపేందర్,పరశురామ్ ల పై పడడంతో ఘర్షణ చెలరేగింది. ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో ఉండడంతో గొడవ కాస్తా తార స్థాయికి చేరి నాగేంద్ర బాబుపై వారు విచక్షణ రహితంగా కొట్టి, పిడిగుద్దులు గుద్ది గాయపరిచారు. కాలితో తన్నుతూ బండరాయితో మొదటంతో తీవ్ర గాయాలైన యువకుడి బోనకల్ గ్రామ శివారులో సాగర్ కాలువ వద్ద పడి ఉన్నాడు. స్థానికుల అతనీ సొంత గ్రామం అయిన వేములనర్వ వారికి సమాచారం అందించగా హుటాహుటీన వారు అక్కడికి చేరుకోగా తీవ్ర గాయాలతో అప్పటికే అపస్మారక స్థితిలో పడిఉన్న నాగేంద్ర బాబును వారి ఇంటికి తరలించారు. సుమారు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో అస్వస్థకు గురవగా తల్లిదండ్రులు వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి నాగేంద్రబాబు మృతి చెందాడని నిర్ధారించారు. దాంతో మృతదేహాన్ని తీసుకొని కుటుంబ సభ్యులు తిరిగి వేములనర్వకు తీసుకువెళ్ళారు. ఫిర్యాదు చేసేందుకు వత్సవాయి పోలీస్ స్టేషన్ కు వెళ్లగ సంఘటన జరిగిన పరిధిలోనే ఫిర్యాదు చేయాలని అక్కడ పోలీసులు వారికి తెలపడతో మృతదేహంతో బోనకల్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. మృతుని సోదరుడు గోపి ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రహమాన్ మధిర సీఐ మధు సంఘటన స్థలానికి హుటాహుటీన చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వైన్ షాప్ నందు గల సిసి పుటేజ్ లను పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఏసీపీ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘ



విద్రోహ శక్తులను అడ్డుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత:ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రహమాన్ ఈ విధమైనటువంటి ఘర్షణ జరుగుతున్న పక్కనే ఇరుగుపొరుగు వారు చోద్యం చూస్తూ ఉండడంపై తీవ్రంగా మండి పడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రతిఘటించి అడ్డుకోవాలని వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రహమాన్ అన్నారు. ఓ వ్యక్తి ప్రాణాలు పోయే విధంగా ఎవరైనా వ్యవహరించిన ఆ వ్యక్తిని కాపాడేందుకు అవసరమైతే దాడి చేస్తున్న వ్యక్తికి ప్రాణాపాయం కలగకుండా దండించవచ్చునన్నారు. ఓ వ్యక్తిని ప్రాణాలు కాపాడేందుకు ఓ పౌరుడిగా ఎటువంటి చర్య తీసుకున్న తప్పు కాదన్నారు. అటువంటి సమయంలో ప్రాణం కాపాడటమే ప్రధానమన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది రెండవ దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**ఖమ్మం ప్రతినిధి జూన్ 3 ప్రజా జ్యోతి :** జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్ర కంట్రోల్ రూమ్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృష్ణన్ భట్ ల సమక్షంలో ఆన్లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సిబ్బందిని బృందాల వారీగా, ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఏఆర్ఓ లు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను పరిరక్షించాలి.

**ఖమ్మం జూన్ 3 ప్రజా జ్యోతి:** పభుత్వ విద్య వైద్య రంగాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని ప్రైవేటు సంస్థలపై నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సు అభిప్రాయపడింది . ఈ సదస్సులో ముఖ్యవక్తంగా ఏపీటీఎఫ్ ఖమ్మం జిల్లా వ్యవస్థాపకులు బి లక్ష్మయ్య మాట్లాడుతూ పుట్టగొడుగుల వస్తున్న విద్యా వైద్య సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ప్రభుత్వ రంగాలు రాను రాను వాటి సేవలు ప్రజలకు ఆశించినంతగా రావడం లేదని ఆవేదనతో తెలిపారు . విపరీతంగా వస్తున్న విద్య వైద్య సంస్థల వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారని వారికి సేవలు అందించడం కోసమే సామాజిక అధ్యయన వేదిక పనిచేస్తుందని తెలిపారు . అధ్యయన వేదిక నాయకులు ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి చెల్లి బాబూరావు మాట్లాడుతూ మూసివేసిన విద్యాసంస్థలను తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యం సేవలు విరివిగా అందించేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు . సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ తాళ్లూరి వేణు మాట్లాడుతూ వేదిక ఆధ్వర్యంలో ప్రస్తుత సామాజిక పరిస్థితులలో ని సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలందరికీ ఉచితంగా అందే విధంగా కృషి చేస్తుందని తెలిపారు .

## రామసహాయం వెంకట్ రెడ్డిని ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు



**కూసుమంచి జూన్03 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం పోచారం గ్రామం లో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి తల్లి గారైన రామసహాయం పద్మమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం రామ సహాయం వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని వారి తల్లి గారేనా రామ సహాయం పద్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర**



**కూసుమంచి జూన్03 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని కూసుమంచి మరియు నరసింహుల గూడెం గ్రామాలలోని ఎరువుల మరియు విత్తన దుకాణాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డీలరు పిఓఎస్ మిషన్ ద్వారా అని ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు,స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు విత్తన అమ్మకాలను రైతు వారీగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి పాల్గొన్నారు.

## సత్తుపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ గా రాజేష్.

**సత్తుపల్లి జూన్ 3 ప్రజా జ్యోతి ఆర్. సి:** తపాలా శాఖ సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ గా జి .రాజేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. రాజేష్ కేరళ నుంచి సత్తుపల్లి కి బదిలీ పై రావటం తో ఏ ఐ జి డి ఎస్ యు సంఘం బాధ్యులైన కోటమర్తి వెంకటేశ్వరరావు మహేష్ రమేష్ బాలకృష్ణ ప్రసాద్ జిల్లెల్ల శ్రీనివాసరావు ఘనంగా అభినందనలు తెలిపారు.



# గిరిజనుడి ఇంటి బేస్ మట్టం పై అక్రమ ఇంటి నిర్మాణం చేపట్టిన వైనం

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు
- గ్రామాల్లో కొందరి పెద్దమనుషుల అండ చూసుకొని రెచ్చిపోతున్న ఆక్రమణదారుడు



**తిరుమలాయపాలెం, జూన్ 3, ప్రజా జ్యోతి :** రెక్కడితే డొక్కాడని గిరిజనుడి ఇంటి బేస్ మట్టం నిర్మాణం పై అక్రమ ఇంటి నిర్మాణం చేపట్టిన సంఘటన మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో చోటుచేసుకుంది బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి భూక్య వీరబాబు కు తన తండ్రి భూక్య రాములు 1995 సంవత్సరంలో తన ఆరోగ్యం క్షీణించిందని కుమారుడి కి ఇంటి స్థలాన్ని రాతపూర్వకంగా పెద్ద మనుషుల ముందు వ్రాయించి అప్పగించాడు వీరబాబు వివాహ అనంతరం ఆ స్థలంలో బేసి మట్టాన్ని నిర్మించి జీవనోపాధి నిమిత్తం విజయవాడకి వెళ్ళినాడు జీవనం కొనసాగిస్తున్నాడు ఇట్టి క్రమంలో అదే గ్రామానికి చెందిన తవడబోయిన సైదులు అనే వ్యక్తి భూక్య వీరబాబు నిర్మించిన బేస్ మట్టాన్ని ధ్వంసం చేసి గ్రామాల్లోని కొందరి పెద్దమనుషుల అండతో అదే స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారు ఇట్టి క్రమంలో విషయాన్ని తెలుసుకున్న భూక్య వీరబాబు భార్య వచ్చి నిర్మాణాన్ని అడ్డుకోని అడిగి ప్రయత్నించారు ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్టేషన్ చుట్టూ తిప్పుతూ వీరబాబును ఇబ్బందులకు గురిచేస్తున్నారని తను గిరిజనుడు అయినందున కులం పేరుతో దూషించి అవమానపరుస్తున్నారని వారు తెలిపారు ఇంటి స్థలాన్ని ఆక్రమించిన తవడబోయిన సైదులు అతని కుటుంబ సభ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని వీరబాబు ఇంటి స్థలాన్ని వీరబాబు కి ఇవ్వాల్సిందిగా ఆయన కోరుతున్నారు తమకు న్యాయం జరగకపోతే చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ....

**ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి.**





**సత్తుపల్లి జూన్ 3 ప్రజా జ్యోతి ఆర్. సి. రా:** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన సంఘటన లో తండ్రి కొడుకులు మృతి చెందిన సంఘటన సత్తుపల్లి సింగరేణి బైపాస్ వై జంక్షన్ వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టారం గ్రామానికి చెందిన పిల్లి పేరయ్య (52) తన కుమారుడైన పిల్లి అశోక్ (30) తమ ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో సింగరేణి వై జంక్షన్ వద్ద ఖమ్మం నుండి సత్తుపల్లి వైపు వస్తున్న లారీ ఢీకొనటంతో అక్కడికక్కడే తండ్రి కొడుకులు మృతి చెందారు. పిల్లి పేరయ్యకు గతంలో భార్య చనిపోగా కుమారుడు అశోక్ కి భార్య ఒక కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని శివ పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాలను తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్న పట్టించుకోని సింగరేణి...**

... సింగరేణి ఏర్పడటం ..వై జంక్షన్ వద్ద పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్న సింగరేణి నిమ్మకి నీరు ఎత్తినట్టు చూస్తోంది. కనీసం ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవడం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ఎటువంటి సూచికలు లేకపోవడం అంతా 30 సంవత్సరాల లోపు వయసు వారే ఎక్కువ చనిపోతుంటే తనకు సంబంధం లేదన్నట్టుగా లాభాలు కోసమే చూస్తుంది ,గాని ప్రజల ప్రాణాలు ఏమైతే నాకేంటి అన్న ఉద్దేశంతో చూస్తుంది. కనీసం సింగరేణి యాజమాన్యం ఇప్పటి కి అయినా పట్టించుకోని పటిష్టమైన చర్యలు తీసుకుంటే ప్రాణాలు కాపాడిన వారు అవుతారు.

# ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**ఖమ్మం జూన్ 3 ప్రజా జ్యోతి.:** సోమవారం ఖమ్మం పట్టణంలోని చెరువు బజార్ దగ్గర ఉన్న గ్లోబల్ హెల్లింగ్ సెంటర్ హాల్లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా ఖమ్మం జిల్లా నిర్మాణ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొడ్డి కొమరయ్య సినిమా దర్శకులు ఎం సేనాపతి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాల కులాలను ఐక్యం చేస్తూ వారిని సహనిర్మాతులని చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు . అనంతరం చిత్ర నిర్మాణ జిల్లా కమిటీని ప్రకటించారు . జిల్లా గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఖిజరుల్లా డాక్టర్ , జిల్లా చైర్మన్గా భానోత్ భద్రునాయక్ , జిల్లా వైస్ చైర్మన్ గా పెళ్లూరి విజయ్ కుమార్ , జిల్లా కన్వీనర్ గా షేక్ అబ్దుల్ రెహమాన్ , జిల్లా కో- కన్వీనర్ గా మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యవర్గ సభ్యులుగా భూక్య ఉపేంద్ర బాయ్ , ఎస్.కె జమీల్ , మీగడ రామారావు , రెడ్డి బోయిన వరలక్ష్మి , మేకల రమాదేవి , గన్నోజు గోవిందమ్మ , కొప్పుల నాగమణి , దామల్ల జయ , గద్దె వెంకట్రామయ్య , కామన అనంతలక్ష్మి , మంద కల్పన , ఎస్.కె నాజీమా , కలకోటి స్పందన , మాలోతు జ్యోతి , ఎస్ కే యాషన్ , బానోతు త్రివేణి , చౌడం పద్మ , బానోత్ జ్యోతి , భుఖ్య లలితాల , దాగూర్ కోటేశ్వరరావు లను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .

